కులమతాలకు అతీతంగా పండుగలు జరుపుకోవాలి

● ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

విద్యార్థినులతో కలిసి బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, సెప్టెంబర్ 30: కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పండుగలను జరుపుకోవాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని చైతన్యనగర్‌లోని ఆదిత్య పాఠశాలలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. బతుకమ్మ తెలంగాణ రాష్ట్ర పండుగ అని, దీనిని రెండు రోజుల ముందుగానే పిల్లలతో కలిసి జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ బాలూనాయక్, కౌన్సిలర్ శాగా జయలక్ష్మి, కరస్పాండెంట్ మారుతి అమరేందర్‌రెడ్డి, ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి గాదె రవీందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ బంటు నాగరాజు, వైస్ ప్రిన్సిపాల్ కట్టా అనిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యా వ్యవస్థను పటిష్టం చేయాలి

● ఎమ్మెల్సీ నర్సిరెడ్డి



పీఎస్ హెచ్ఎం జనార్దన్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ

మర్రిగూడ, సెప్టెంబర్ 30 : ప్రభుత్వ విద్యా వ్యవస్థను పటిష్టం చేసినప్పుడే విద్యా వ్యవస్థలో ఉన్న అంతరాలు తొలగిపోతాయని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని శివన్నగూడెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొండ్రపల్లి జనార్దన్ ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎడ్ల సైదులు, నల్ల నర్సింహ, కాంపెల్లి రాఫెల్, శ్యాంసుందర్, గేర నర్సింహ, కృష్ణారెడ్డి, బిట్టు శ్రీనివాస్, గిరి యాదయ్య, శ్రీనివాస్‌రావు, మాలతి, అమృతాదేవి, శారద, జయప్రద, శ్రీనివాస్, వెంకట్‌కుమార్, గోవర్ధన్, శ్రీరాములు పాల్గొన్నారు.

డాక్టర్ పుల్లారావు దంపతులకు లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ అవార్డు

డాక్టర్ పుల్లారావు దంపతులకు అవార్డు అందిస్తున్న క్లబ్ బాధ్యులు

నీలగిరి, సెప్టెంబర్ 30 : లయన్స్‌క్లబ్ ద్వారా నిర్వహించిన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ఉత్తమ సేవలు అందించినందుకుగాను నల్లగొండ పట్టణానికి చెందిన డాక్టర్ ఏసీహెచ్ పుల్లారావు, డాక్టర్ అనితారాణి దంపతులకు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ అవార్డు దక్కింది. ఆదివారం రాత్రి పాల్వంచలో జరిగిన కార్యక్రమంలో క్లబ్ గవర్నర్ యారాల ప్రభాకర్‌రెడ్డి వారికి అవార్డు అందించారు. కార్యక్రమంలో మాజీ గవర్నర్ సీహెచ్ శివప్రసాద్, తీగల మోహన్‌రావు, కేవీ ప్రసాద్, కోటేశ్వర్‌రావు, మోహన్ రెడ్డి, కాపా మురళీ కృష్ణ, మురళీధర్‌రావు, రేపాల మదన్‌మోహన్, శంకర్‌రెడ్డి, సామ సంజీవరెడ్డి, ఎర్రమాద శ్రీనివాస్‌రెడ్డి, ఆశోక్ రెడ్డి పాల్గొన్నారు.

జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి

● ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి

మాట్లాడుతున్న పిడమర్తి రవి

నీలగిరి, సెప్టెంబర్ 30 : ఎస్సీ వర్గీకరణను జిల్లాల వారీగా చేయాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, మాదిగ జేఏసీ వ్యవస్థాపకుడు డా.పిడమర్తి రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మాదిగల మేలుకొలుపు యాత్ర నల్లగొండ పట్టణానికి చేరుకున్న సందర్భంగా ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మాదిగలకు 12శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. మేలుకొలుపు యాత్ర అక్టోబర్1న భువనగిరిలో ముగిస్తున్నందున జిల్లా నుంచి పెద్ద ఎత్తున మాదిగలు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో మాదిగ యూత్ జేఏసీ నాకయకులు దున్న కొండల్, ఒక్కల గడ్డ సోమచంద్రశేఖర్, గజ్వేల్ మల్లికార్జున్, చిరుమర్తి రాజు, పెంజర్ల దేవేందర్, కంసాల శివశంకర్, చింత పరమేశ్, ప్రశాంత్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మహిళా కళాశాల విద్యార్థినుల స్వచ్ఛతా హీ సేవ

ఛాయా సోమేశ్వరాలయం ఆవరణను శుభ్రం చేస్తున్న ఉమెన్స్ కళాశాల విద్యార్థినులు

రామగిరి, సెప్టెంబర్ 30: జిల్లా కేంద్రంలోని పానగల్ ఛాయా సోమేశ్వర స్వామి ఆలయం వద్ద సోమవారం నల్లగొండలోని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థినులు స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులను ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసరాజు, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ పీఓ డాక్టర్ జి.అమరావతి ఎన్ఎస్ఎస్ పీఓలు సరిత, వనజ పాల్గొన్నారు.

ఎన్‌జీ కళాశాల ఆధ్వర్యంలో..

ఎన్జీ కళాశాల ఆధ్వర్యంలో పట్టణంలోని కూరగాయల మార్కెట్ వద్ద చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. ఎంజీయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేట్ మద్దిలేటి, పీఓలు, విద్యార్థులు పాల్గొన్నారు.

SRI AUROBINDO COLLEE OF EDUCATION (B.Ed.)
Recognized by NCTE, Bangalore Permitted by the Govt. of T.S. Affiliated to MG University, Yellareddy Gudem, Cheruvugattu (Vill), Narkatpally (M), Nalgonda-508254- T.S.

Application are invited for the 25% B-Category B.Ed. Management Seats from the eligible Candidates with or without Ed-CET 2024.

Mathematics	Physical Science/Biological science	Social Studies/English
06	08	11

The Applications should reach to the college office on or before 09-10-2024, Contact Cell No. 9948419971, Email: thatis1969@gmail.com

Sd/- **Principal**

పెండింగ్ కేసుల విచారణ త్వరగా పూర్తి చేయాలి

● ఎస్పీ శరత్‌చంద్ర పవార్

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నీలగిరి, సెప్టెంబర్30 : గ్రేవ్, నాన్ గ్రేవ్, పోక్సో కేసుల విచారణను త్వరితగతిన పూర్తి చేయాలని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన జిల్లా నేరసమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలన్నారు. కేసు నమోదు నుంచి చార్జిషీట్ వరకు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలన చేసి ఫైనల్ చేయాలన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓవర్‌లోడ్, డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్లు వాహనాలు నడిపే వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. దొంగతనాల నివారణకు పగలు, రాత్రి సమయాల్లో పకడ్బందీగా పెట్రోలింగ్ చేయాలన్నారు. మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా యువతకు గంజాయి, మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే నష్టాలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి వారిని చైతన్య పర్చాలని సూచించారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ రాములునాయక్, డీఎస్పీలు రమేశ్, శివరాంరెడ్డి, రాజశేఖర్‌రాజు, గిరిబాబు, లక్ష్మీనారాయణ సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం అందించాలి

పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు అధికారులు అండగా ఉండి సత్వర న్యాయం జరిగేలా చూడాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్‌లో భాగంగా జిల్లా కేంద్రంలోని తన చాంబర్‌లో బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. మొత్తం 35 ఫిర్యాదులు రాగా సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు.

మన్నెరెడ్డి మృతికి మాజీ ఎమ్మెల్యే కంచర్ల సంతాపం

మన్నెరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ రూరల్, సెప్టెంబర్ 30 : నల్లగొండ మండలంలోని కంచనపల్లి మాజీ సర్పంచ్ మన్నె కృష్ణారెడ్డి తండ్రి మన్నె రెడ్డి సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి గ్రామానికి వెళ్లి మన్నె రెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో నాయకులు లొడంగి గోవర్ధన్, నారెడ్డి కృష్ణారెడ్డి, నారగోని నరసింహ ఉన్నారు.

రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలి

● సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

సమావేశంలో మాట్లాడుతున్న సత్యం

చండూరు సెప్టెంబర్ 30 : ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రతి రైతుకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం చండూరులోని మాదగోని నరసింహ భవనంలో నిర్వహించిన పార్టీ మునుగోడు నియోజకవర్గస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చాలా మంది రైతులు రుణమాఫీ కాక ఇప్పటికీ బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వానకాలం సీజన్ ముగింపు దశలో ఉన్నందున రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో జమచేయాలని కోరారు. సీపీఐ మండల కార్యదర్శి నలపరాజు సతీశ్ అధ్యతన జరిగిన సమావేశంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు అంజాచారి, రామలింగయ్య, నరసింహ, రామచంద్రయ్య, వెంకటేశ్వర్లు, భిక్షంరెడ్డి, శ్రీను, రమేశ్, భాస్కర్, సురేశ్ పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

● ఇన్‌చార్జి ఎంఈఓ అంజయ్య

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంఈఓ అంజయ్య

కట్టంగూర్, సెప్టెంబర్ 30 : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఇన్‌చార్జి ఎంఈఓ అంబటి అంజయ్య కోరారు. మండలంలోని చెర్వుఅన్నారం ఉన్నత పాఠశాలలో సోమవారం జిల్లా హ్యాండ్ బాల్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో హ్యాండ్ బాల్ సీనియర్ పురుషులు, మహిళల జిల్లా జట్టు ఎంపిక పోటీలు నిర్వహించారు. పోటీలను ఎంఈఓ ప్రారంభించారు. ఈ పోటీలకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా హ్యాండ్‌బాల్ ఆసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్య, హెచ్ఎం కందాల రమా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి కరాటే పోటీల్లో ఆదర్శ విద్యార్థుల ప్రతిభ

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రంజిత

మిర్యాలగూడ, సెప్టెంబర్ 30: ఈ నెల 29న పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్లో సుమన్ షాటోఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన 22వ జాతీయ స్థాయి కరాటే పోటీల్లో తుంగపాడు ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి మెడల్స్ గెలుచుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ లోగిశెట్టి రంజిత తెలిపారు. సోమవారం విద్యార్థులను ఆమె అభినందించారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్ పోతుగంటి శ్రీనివాస్, ఉపాధ్యాయులు కోటేశ్, వెంకటేశ్, సుశీల పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి తాసీల్దార్‌గా అన్వర్ హుస్సేన్

తాసీల్దార్ అన్వర్ హుస్సేన్

కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 30 : కొండమల్లేపల్లి తాసీల్దార్‌గా ఎండీ అన్వర్ హుస్సేన్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పని చేసిన తాసీల్దార్ అనూరాధ హైదరాబాద్ మెట్రో రైల్వేశాఖకు బదిలీపై వెళ్లారు. ఆమె స్థానంలో శాలిగౌరారం మండలంలో పని చేస్తున్న అన్వర్ హుస్సేన్ కొండమల్లేపల్లికి బదిలీపై వచ్చారు. బాధ్యతలు చేపట్టిన తాసీల్దార్‌ను డీటీ ప్రశాంత్‌తో పాటు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

వేములపల్లి ఎస్ఐగా వెంకటేశ్వర్లు

ఎస్ఐ వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ(వేములపల్లి), సెప్టెంబర్ 30: వేములపల్లి ఎస్ఐగా డి.వెంకటేశ్వర్లు సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసి దాచేపల్లి విజయ్‌కుమార్ నల్లగొండ వీఆర్‌కు వెళ్లగా సూర్యాపేటలో పనిచేస్తున్న వెంకటేశ్వర్లు వేములపల్లికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భగా ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శాంతిభద్రత పరిరక్షణకు కృషి చేస్తానన్నారు.

ముగిసిన హిందీ పక్షోత్సవాలు

విజేతలకు బహుమతులు అందిస్తున్న ఎఫ్‌సీఐ మేనేజర్

నీలగిరి, సెప్టెంబర్ 30 : భారత ఆహార సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుంచి 30 వరకు నిర్వహించిన హిందీ పక్షోత్సవాలు సోమవారం ముగిశాయి. స్థానిక ఎఫ్‌సీఐలో నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో ఉద్యోగులకు వ్యాసరచన, అనువాదం, డిక్టేషన్, క్విజ్, హిందీ టైపింగ్, అంత్యాక్షరి పోటీలు నిర్వహించి విజేతలకు ఎఫ్‌సీఐ మేనేజర్ హిరాసింగ్ రావత్ బహుమతులు అందించారు. కార్యక్రమంలో సీనియర్ అధికారులు కేఎన్‌కే ప్రసాద్, రఘుపతి, బిల్లా శ్రీనివాసరావు, రాజభాష మేనేజర్ కాసిరెడ్డి, సహాయకులు మమతాషా పాల్గొన్నారు.

డీఎస్సీ ఫలితాల్లో జిల్లా వాసులకు ర్యాంకులు

మాండ్ర శివప్రసాద్

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 30 : సోమవారం విడుదలైన డీఎస్సీ-2024 ఫలితాల్లో మండలంలోని మాండ్ర గ్రామానికి చెందిన మాండ్ర శివప్రసాద్ ఎస్‌జీటీ విభాగంలో జిల్లాస్థాయిలో 8వ ర్యాంకు సాధించాడు. ఆయన ప్రస్తుతం హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో పీజీ చదువుతున్నాడు. శివ ప్రసాద్‌కు టీచర్ ఉద్యోగం రావడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

హాలియవాసికి 6వ ర్యాంక్

మేకల ప్రశాంతి

హాలియా, సెప్టెంబర్ 30 : డీఎస్సీ పరీక్ష ఫలితాల్లో హాలియా మున్సిపాలిటీలోని బొడ్రాయి బజారుకు చెందిన మేకల ప్రశాంతి ఎస్‌జీటీ విభాగంలో జిల్లా 6వ ర్యాంక్ సాధించింది. 2018 నుంచి పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నట్లు ఆమె తెలిపింది. మేకల ప్రశాంతికి జిల్లా ర్యాంక్ రావడంపై కుటుంబ సభ్యులు, స్థానిక యాదవ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

పీఈటీ ఫలితాల్లో అనిల్‌కు రెండో ర్యాంక్

హనుమంతు అనిల్

త్రిపురారం : మండలానికి చెందిన హనుమంతు కొండయ్య, బాలమ్మ దంపతుల రెండో కుమారుడు హనుమంతు అనిల్ సోమవారం వెలువడిన డీఎస్సీ ఫలితాల్లో వ్యాయామ ఉపాధ్యాయుడి కోటాలో రెండో ర్యాంక్ సాధించాడు. అనిల్‌ను కుటుంబసభ్యులతోపాటు స్నేహితులు, గ్రామస్తులు అభినందించారు.

ఉపాధ్యాయురాలిగా ఎంపికైన మాజీ సర్పంచ్

రేపూరి వెన్నెల

త్రిపురారం, సెప్టెంబర్ 30: మండలంలోని రాగడప గ్రామ మాజీ సర్పంచ్ రేపూరి వెన్నెల సోమవారం వెలువడిన డీఎస్సీ ఫలితాల్లో స్కూల్ అసిస్టెంట్ విభాగంలో 14, ఎస్జీటీ విభాగంలో 10వ ర్యాంక్ సాధించింది. గ్రామ సర్పంచ్‌గా ఐదేండ్ల పాటు ప్రజల మధ్య ఉంటూ వారికి సేవలందించిన వెన్నెల.. ఉపాధ్యాయురాలిగా ఎంపిక కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కుటుంబసభ్యులు, మండల మాజీ సర్పంచులు ఆమెను అభినందించారు.

సోషల్ స్కూల్ అసిస్టెంట్‌లో యాదగిరికి 5వ ర్యాంక్

వలిశెట్టి యాదగిరి

రామగిరి : శాలిగౌరారం మండలం ఆకారం గ్రామానికి చెందిన వలిశెట్టి యాదగిరి డీఎస్సీ ఫలితాల్లో సోషల్ స్కూల్ అసిస్టెంట్‌లో 5వ ర్యాంకు సాధించారు. ఎంఈడీ పూర్తి చేసి ప్రస్తుతం నల్లగొండలోని పలు బీఈడీ కళాశాలల్లో అధ్యాపకుడిగా పనిచేస్తున్నాడు. తాను ఉద్యోగానికి ఎంపిక వడానికి సహకరించిన తండ్రి లక్ష్మయ్య, తల్లి యశోదతో పాటు భార్య, అక్క, చెల్లెలికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

పంటల పరిశీలన

త్రిపురారం, సెప్టెంబర్ 30: మండలంలోని నీలాయగూడెం గ్రామంలో రైతులు సాగు చేసిన పంట పొలాలను వ్యవసాయ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త లింగయ్య, కేవీకే శాస్త్రవేత్త చంద్రశేఖర్ సోమవారం సందర్శించారు. వరి పొలాల్లో ఆకు ముడత తెగులు ఉధృతి ఉన్నందున దాని నివారణకు లీటరు నీటికి 2 గ్రాముల కార్టాప్ హైడ్రోక్లోరైడ్‌ను కలిపి పిచికారీ చేయాలని సూచించారు. వారి వెంట రైతులు కోట సైదులు, శ్రీనివాస్, నాగరాజు, వాసు ఉన్నారు.

రైతుల ఇబ్బందులు పట్టించుకోని ప్రభుత్వం

● మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

రైతులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

పెద్దవూర, సెప్టెంబర్ 30: గత కేసీఆర్ పాలనలో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారని, నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేశారని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఇబ్బందులను పట్టించుకోవడం లేదని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. నకిలీ పత్తి విత్తనాలతో నష్టపోయిన మండలంలోని కుంకుడుచెట్టుతండాకు చెందిన రైతుల పంట చేలను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం వ్యవసాయాధికారులకు ఫోన్ చేసి సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, మాజీ డైరెక్టర్లు రాజేశ్‌నాయక్, సురభిరాంబాబు, రాయనబోయిన రామలింగయ్య, దుండిగల శ్రీను పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మండలాధ్యక్షుడికి ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యేల పరామర్శ



జంకా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాజీ ఎమ్మెల్యేలు రవీంద్రకుమార్, నోముల భగత్, నాయకులు

పెద్దవూర, సెప్టెంబర్ 30: బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జటావత్ రవినాయక్ మాతృమూర్తి మండలంలోని చింతపల్లితండాకు చెందిన జంకా ఇటీవల మృతి చెందారు. సోమవారం నిర్వహించిన ఆమె దశదిన కర్మలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు ఇస్లావత్ రామచందర్‌నాయక్, యడవెల్లి విజయేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దాంతో పాటు మండలంలోని తుంగతుర్తి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు జానపాలి లక్ష్మణ్‌యాదవ్ ఇటీవల మృతిచెందగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే భగత్ గ్రామానికి వెళ్లి అతడి కుటుంబాన్ని పరామర్శించారు. వారి వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జవ్వాజీ వెంకటేశ్వర్లు, గోన విష్ణువర్ధన్‌రావు, అనూరాధా సుందర్‌రెడ్డి, నాయకులు భిక్ష్యానాయక్, బాబురావునాయక్, జవ్వాజి వెంకటేశం, పిడిగం నాగయ్య, కూరాకుల వెంకటేశ్వర్లు, శ్రీకర్‌నాయక్, మెండె సైదులు, రవినాయక్, సుందర్‌రెడ్డి, నడ్డి లింగయ్య నాయకులు ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

● ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

వైద్యశిబిరం వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

నిడమనూరు, సెప్టెంబర్ 30 : గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని బొక్కమంతల పహాడ్ గ్రామంలో ప్రవాస భారతీయుడు దివంగత పుట్ట ప్రభాకర్‌రెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సోమవారం సందర్శించారు. కంటి పరీక్షలు, శస్త్రచికిత్సలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. తీవ్రమైన రుగ్మతలు కలిగిన 75 మందికి మెరుగైన వైద్యం అందించేందుకు చెన్నై తరలించేందుకు అవసరమైన ఖర్చును తాను భరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు యడవల్లి వల్లభ్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు అంకతి సత్యం, నాయకులు యడవల్లి నరేందర్‌రెడ్డి, ముంగి శివమారయ్య,కొండా శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, రేఖా వెంకన్న ఉన్నారు.

ప్రజావాణి ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలి

● సబ్ కలెక్టర్ నారాయణఅమిత్

వినతిపత్రాలు స్వీకరిస్తున్న సబ్‌కలెక్టర్ అమిత్

మిర్యాలగూడ : ప్రజావాణి ద్వారా ప్రజలు తమ సమస్యలను అధికారులకు తెలిపి వాటిని పరిష్కరించుకోవాలని సబ్ కలెక్టర్ నారాయణఅమిత్ అన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆయన పాల్గొని పలువురి నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ప్రస్తుతం 17 ఫిర్యాదులు వచ్చాయని, వాటి పరిష్కారానికి ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో తాసీల్దార్ హరిబాబు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

కోలాట శిక్షణలో పాల్గొన్న మహిళలతో కంచర్ల రమాదేవి

ముగిసిన జడకొప్పుల కోలాట శిక్షణ

రామగిరి, సెప్టెంబర్ 30: జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పలు కాలనీలకు చెందిన 60 మంది మహిళలకు జడకొప్పు కోలాటంలో శిక్షణ నిర్వహించారు. వీరికి రమణాచారి ఉచితంగా శిక్షణ ఇచ్చారు. సోమవారం జరిగిన ముగింపు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సతీమణి రమాదేవి హాజరై మహిళలను సత్కరించి చీరెలను అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బోనగిరి దేవేందర్, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్‌రెడ్డి, రావుల రేణుక పాల్గొన్నారు.

లాటరీల పేరుతో మోసం చేస్తే చర్యలు: ఎస్ఐ

లాటరీ నిర్వాహకులకు కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్ఐ

చండూరు/మర్రిగూడ, సెప్టెంబర్ 30 : మండలంలోని కొన్ని గ్రామాల్లో దసరా పండుగా సందర్భంగా కొంత మంది వ్యక్తులు లాటరీ పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని, అలా చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్ఐలు వెంకన్న, రంగారెడ్డి హెచ్చరించారు. ప్రజలను మోసం చేసి అక్రమ పద్ధతిలో డబ్బులు సంపాదించేందుకు రూ. 51,రూ.99,రూ.100,రూ.200 కొట్టు మేకను పట్టు అంటూ ప్రజలను మభ్యపెట్టి ఆక్రమదందాకు తెర లేపారని తెలిపారు. ప్రజలు అత్యాశకు పోయి డబ్బులు కడుతున్నారని.. ఇలాంటి లాటరీలను రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిందని స్పష్టం చేశారు. ఇటాంటి లాటరీలు ఎవరైనా నిర్వహిస్తే చట్టప్రకారం కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

చిరు దుకాణాల్లో చోరీలు

పెద్దఅడిశర్లపల్లి, సెప్టెంబర్ 30 : మండల కేంద్రంలో రోడ్లపై చిరు వ్యాపారులు ఏర్పాటు చేసుకున్న డబ్బాల్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీలకు పాల్పడుతున్నారు. రెండు రోజుల క్రితం అంగడిపేట స్టేజీ వద్ద కంభం సత్యనారాయణ దుకాణంలో దొంగలు చొరబడి రూ. 4 వేల నగదుతో పాటు సిగరేట్ ప్యాకెట్లు, కూల్‌డ్రింక్స్ బాటిళ్లు ఎత్తుకెళ్లారు. ఆదివారం రాత్రి మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పక్కన ఉన్న ధన